GSTIN-NO:36FKPSI306PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

ఖమ్మం-భద్రాద్రి సూర్యాపేట

బుధవారం , జులై 09, 2025 పేజీలు 3

రోడ్డు నిర్మాణ పనులను

## సకాలంలో పూర్తి చేయాలి

• మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



**టీ మీడియా,జులై8, ఖమ్మం**

నగరంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 15వ డివిజన్ లో మునిసిపల్ సాధారణ నిధులు రూ.23.75 లక్షలతో కాకతీయ హిల్స్ నుండి మెయిన్ రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, రూ.24.5 లక్షలతో జిఆర్ఆర్ శ్రీనివాసం నుండి పుట్టకోట బి.టి. రోడ్డు వరకు నిర్మించనున్న పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు పెద్ద ఎత్తున నాటి, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కాలనీలో ఉన్న నీటి సరఫరా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.



## రేగా కృషి ఫలితమే నవోదయ విద్యాలయం

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు.**

**టి మీడియా, జులై 8, పినపాక ప్రతినిధి:**

బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు కృషి ఫలితంగానే అశ్వాపురం మండలానికి నవోదయ విద్యాలయం, పాలిటెక్నిక్ కళాశాల, పామాయిల్ ఫ్యాక్టరీ మంజూరైనట్లు పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ,నవోదయ స్కూల్ ప్రాంతానికి 2 కోట్ల రూపాయలతో రోడ్డును కూడా మంజూరు చేసి శంకుస్థాపన చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నవోదయ స్కూల్ పాలిటెక్నిక్ కాలేజ్ పామాయిల్ ఫ్యాక్టరీని అశ్వాపురం మండలం నుండి పినపాక మండలం తరలించే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. అప్పటికప్పుడు స్పందించిన బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవన్నీ ఇక్కడే ఏర్పాటు చేయాలని ఎంతో కష్టపడి వీటిని మంజూరు చేసి తీసుకుని వచ్చామని, ఈ ప్రాంత అభివృద్ధి కోసం అనేక రకాలుగా పోరాటా లు చేసిన

మిగతా 3లో

# ఆలయ ఈవో గ్రామస్థుల దాడి

- ఘటనపై కొండా సురేఖ సీరియస్

పీడీ యాక్ట్ పెడతామని వార్నింగ్





**టీ మీడియా, జులై 8 ,భద్రాచలం:**

శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ ఈవో రమాదేవిపై భౌతిక దాడి అలజడి రేపింది. భద్రాచలం రామాలయానికి చెందిన భూములు పురుషోత్తపట్నంలో కబ్జాకి గురవుతున్న భూముల పరిశీలనకు వెళ్లగా ఆక్రమణదారులు ఆమెను అడ్డుకున్నారు. దాడిలో ఈవో రమాదేవి స్పృహ కోల్పోయారు. ఆంధ్రప్రదేశ్ అల్లూరి జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నంలో రామాలయానికి చెందిన భూములను కొందరు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఆ వివాదం ఇరు వర్గాల మధ్య నలుగుతోంది. ఈ క్రమంలో స్వామివారి భూముల కబ్జాపై సమాచారం అందుకున్న ఈవో రమాదేవి ఘటనా స్థలానికి చేరుకున్నారు. బూతులు తిడుతూ కర్రలతో దాడి ఈ సందర్భంగా దేవస్థానం అధికారులకు ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామస్తులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. నోటికొచ్చిన మాటలతో బూతులు తిడుతూ కర్రలతో దాడి చేశారు. గ్రామస్థులు పిడిగుద్దులతో రెచ్చిపోగా ఈవో రమాదేవి స్పృహ కోల్పోయారు. కొందరు దేవాదాయ సిబ్బంది కూడా గాయపడ్డారు. అప్రమత్తమైన స్థానికులు ఆమెను అత్యవసర చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఆలయ ఈవో రమాదేవితో పాటు ఔట్? సోర్సింగ్ ఉద్యోగి వినీల్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. భద్రాచలం గుడికి చెందిన 889.5 ఎకరాల భూముల వ్యవహారంలో ఇటీవలే ఏపీ హైకోర్టు దేవస్థానానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. దేవస్థానానికి పట్టాపాసు పుస్తకాలు ఉన్నప్పటికీ స్థానికులు కోర్టు తీర్పు బేఖాతరు చేస్తూ యథేచ్ఛగా నూతన నిర్మాణాలు చేపడుతున్నారు. అన్ని భూములపై అధికారాలు దేవస్థానానికే ఉన్నప్పటికీ పురుషోత్తపట్నం గ్రామంలోని ఆక్రమణదారులు ఆలయ అధికారులపై దాడులకు దిగుతున్నారు. మరోవైపు%ా% తరచూ వివాదాలు ఏర్పడుతుండడంతో పురుషోత్తపట్నంలోని భద్రాచలం ఆలయ భూములపై తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టి సారించింది. విభజన సమయంలో ఏపీలో విలీనమైన ఏడు మండలాలను తిరిగి తెలంగాణలో కలిపితేనే వివాదానికి ఫుల్‌స్టాప్ పడుతుందని భావిస్తోంది. ఈ క్రమంలోనే.. గత నెలలో నిజామాబాద్ పర్యటనకు

మిగతా 3లో

## వనమహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**టి మీడియా, జులై 8,పినపాక ప్రతినిధి:**

మణుగూరు మండలం, సంతోష్ నగర్ ఎఫ్ డి ఓ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొక్కల వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయని, మనకు ఆహారం, నీడ, గాలి, ఔషధం, మరియు ఇతర వస్తువులను అందిస్తాయన్నారు. మొక్కలు పర్యావరణాన్ని పరిరక్షిస్తాయని, మన జీవితాలకు ఎంతో అవసరమని మొక్కలు మనకు పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, గింజలు, నూనెలు మరియు ఇతర ఆహార పదార్థాలను అందిస్తాయన్నారు. మొక్కలు కార్బన్ డయాక్సైడ్ ను గ్రహించి, ఆక్సిజన్ ను విడుదల చేస్తాయని,ఇది మనం శ్వాస తీసుకోవడానికి అవసరమైన గాలిని శుభ్రపరచడంలో దోహదపడుతుందని,మొక్కలు గాలిలోని హానికరమైన కాలుష్య కారకాలను ఫిల్టర్ చేస్తాయన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో మొక్కలు గాలి నాణ్యతను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని. చెట్లు మనకు నీడనిస్తాయని, వేడి నుండి ఉపశమనం కలిగిస్తాయయని, వేడిగాలుల నుండి రక్షిస్తాయన్నారు.

మిగతా 3లో



# హక్కుల రక్షణకే కమ్యూనిస్టుల పోరాటాలు

**-శాసనసభ్యులు కూనంనేని**

**సీపీఐ మండల కార్యదర్శిగా పాపినేని**



**టీ మీడియా,జులై08, సింగరేణి (కారేపల్లి) :** ప్రజల హక్కుల రక్షణకే కమ్యూనిస్టులు పోరాటాలు నెరుపుతారని, మతోన్మాద శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి మండలం మాదారం గ్రామంలో సిపిఐ పార్టీ మండల 17వ మహాసభ బట్టు సంగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎంపీల లాంటి పదవులు లేకపోయినా పేదవాడి తరఫున పోరాడేది కమ్యూనిస్టులే అని భావన ప్రతి ఒక్కరిలో ఉందన్నారు. చట్టసభలలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉంటే ప్రజల సమస్యల పరిష్కారం, పేదల గొంతుక వినిపించటం సాధ్యమవుతుందన్నారు. సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి భాగం హేమంతరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సిపిఐ పార్టీకి బలమైన కేడర్ ఉందని స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చూపాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. . ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు సీతామహాలక్ష్మి, రావి రామకృష్ణ, ఉంగరాల సుధాకర్, బట్టు సంగయ్య, చెన్నంశెట్టి భూషయ్య, బానోత్ దళ్ సింగ్, ఏఐటియుసి నాయకులు బి.వీరునాయక్, కొల్లి వీరయ్య, పాపినేని సత్యనారాయణ, రాయల రామారావు, పోతనబోయిన సహదేవ్, పి.రవి తదితరులు పాల్గొన్నారు.

**సీపీఐ మండల కార్యదర్శిగా పాపినేని**



మాదారంలో జరిగిన సిపిఐ మహాసభలో మండల సిపిఐ కార్యదర్శిగా మాధారం గ్రామానికి చెందిన పాపినేని సత్యనారాయణ ను ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శులుగా సూర్యతండాకు చెందిన బానోత్ దళ్ సింగ్, సీతారాంపురంకు చెందిన చెన్నంశెట్టి భూషయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# తొలి అడుగులో పాల్గొన్న ఎమ్మెల్యే శిరీష దేవి



**టీ.మీడియా,జూలై8,చింతూరు:**

కూటమి ప్రభుత్వం ఏడాది పాలనా పూర్తి చేసుకున్న సందర్భంగా రంపచోడవరం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ ఈరోజు చింతూరులో ఎస్టి కాలనీలో పర్యటించారు డోర్ టు డోర్ భాగంగా ఎస్టీ కాలనీలో కొలువు అయిన ముత్యాలమ్మ గుడి వద్ద సాంప్రదాయంగా కొబ్బరికాయ కొట్టి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు దానిలో భాగంగా ఎస్టీ కాలనీలో బీసీ కాలనీలో రోడ్లు బాగాలేదని ప్రజలు తెలిపారు మరియు పోలవరం నిర్వాసితులు సమస్యలు తెలపగా సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేస్తానే హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నెలకు 4000 పెన్షన్ వస్తుందో లేదో పెన్షన్ దారులను అడిగి తెలుసుకున్నారు అలాగే ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్టు అతి త్వరలో రైతు భరోసా గా రైతులు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందాన్నది.. తల్లికి వందనం పథకంలో భాగంగా ఇంట్లో ఎంత మంది ఉంటే ఎంతమందికి 13 వేల రూపాయలు చొప్పున జమ చేయడం జరిగిందని జమ కాని వారు సచివాలయం లో ఫిర్యాదు చేసిన వారందరికీ పదో తేదీ నుంచి తల్లి ఎకౌంట్లో జమ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇల్ల చిన్నారెడ్డి, జమాల్ ఖాన్,జహంగీర్, ఆసిఫ్,శీలం తమయ్య,సురేష్ చౌదరి నరసింహారావు, కట్ట శంకర్, శ్రీరామ్ రెడ్డి, బాలకృష్ణ, సత్యవతి, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**టీ మీడియా,జులై 8, సింగరేణి (కారేపల్లి):**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను భాగ్యనగర్ తండా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి వారికీ నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్ బానోత్ హిరలాల్ మాట్లాడుతు వైయస్సార్ పరిపాలన ఒక స్వర్ణయుగం అని అన్ని వర్గాల అభ్యున్నతి కి వై ఎస్ ర్ ఆలోచనలు ఉండేవని వాటి నుండి పుట్టిందే ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్యశ్రీ, ఉచిత విధ్యుత్, ఫీజు రియంబర్స్మెంట్, వంటి పథకాలు అని, వారి తరువాత మళ్ళీ ఇప్పుడు రాష్ట్రం లో ఆ మాదిరి ప్రభుత్వం ఏర్పడి ప్రజల ఆకాంక్షలు తీర్చే ప్రభుత్వం రేవంత్, భట్టి నాయకత్వం లో నడుస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు బానోత్ రాందాస్, లావుడ్యా ఈర్య, రాంచందర్, నాగవేణి, వాంకుడోత్ గాంధీ, జానీ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## ప్రకృతి పండుగ సీత్లా భవాని

**-గుగులోత్ సురేష్ నాయక్**



**టీ మీడియా, జులై 8, తిరుమలాయపాలెం:** వరుణదేవుడు కరుణించి,వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు,పశు పక్షాదులు ఆనందంగా ఉండాలని బంజారాలు జరుపుకునే ప్రకృతి పండుగ సీత్లా భవాని అని యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్ నాయక్ అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోనిబచ్చోడు తండాలో మంగళవారం సీత్లా పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువులకి ఎలాంటి వ్యాధులు రాకుండా పూజలు చేస్తూ ప్రతి గిరిజన తండాల్లో సీత్లా భవానీ పండుగను జరుపుకుంటామని తెలిపారు. ఏడుగురు భవానీ దేవతల ప్రతిమలను తూర్పు అభిముఖంగా ప్రతిష్టించి ప్రతిమలకు పూలు,ఆకులతో అలంకరించి గిరిజనులంతా పూజిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బానోతు దేవ్ సింగ్, రామోజీరావు, కిషన్ నాయక్, ప్రసాద్, సాయి, కిరణ్ నాయక్, రవి నాయక్, వెంకన్న నాయక్, మోహన్ నాయక్, శంకర్ నాయక్, నెహ్రూ నాయక్, వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## తండాల్లో ఘనంగా దాటోడీ

**టీ మీడియా,జులై8, సింగరేణి (కారేపల్లి) :**

కారేపల్లి మండలంలోని తండాల్లో మంగళవారం దాటోడీ(సీత్లా) పండుగను లంబాడ గిరిజనులు ఘనంగా నిర్వహించారు. పంటలు సంవృద్ధిగా పండాలని పశుపక్షాదులు రోగాల నుండి కాపాడాలని సప్త మాతృకలను ప్రతిష్టించి పూజలు, నైవేధ్యం సమర్పణలు చేశారు. పురుషులు డప్పు వాయిద్యాలు, మహిళలు నృత్యాలతో ఊరేగింపుగా దేవుళ్ళ వద్దకు చేరుకోని సందడి చేశారు. అమ్మవార్లకు సమర్పించిన నైవేధ్యాలను పశుపక్షాదులపై చల్లారు. బోక్కలతండా, బాగ్యనగర్‌తండాలలో గిరిజనులు పెద్దఎత్తున సీత్లా పండుగను జరిపారు. ఈ కార్యక్రమంలో బానోత్ రాందాస్, మాలోత్ బావుసింగ్, పత్యా, వాంకుడోత్ బాబులాల్, బానోత్ హాతీరాం కళ్యాణ్ నాయక్, లక్ష్మణ్, లచ్చు, హర్యా, హరిసింగ్, హెచ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

**టీ మీడియా,జులై 8, సింగరేణి (కారేపల్లి) :** రైతు చట్టాలతో బీజేపీ ప్రభుత్వం రైతును కార్పొరేట్ సంస్థలను తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, కారేపల్లి మండల కార్యదర్శి వజ్జా రామారావు, సీఐటీయూ మండల కన్వీనర్ కే.నరేంద్ర లు విమర్శించారు. మంగళవారం



కారేపల్లి మండలం మాణిక్యారం, కోయగుంపు, ఎర్రబోడు గ్రామాల్లో ఈనెల 9న తలపెట్టిన సార్వత్రిక సమ్మె జయప్రదంకు ప్రచారం నిర్వహించారు. సీఐటీయు, జీపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మాదారంలో ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సోసైటి డైరెక్టర్ కొత్తూరు రామారావు, రైతు సంఘం కారేపల్లి మండల అధ్యక్షులు ముండ్ల ఏకాంబరం, నాయకులు కరపటి సీతారాములు, కేసగాని రాంమూర్తి, పాసిన్ని నాగేశ్వరరావు, కల్తీ రామచంద్రయ్య, రమేష్, ఎజ్జు రత్నం, సీఐటీయు నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, హుస్సేన్, ఎస్.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు సేకరణ డబ్బులు తక్షణమే చెల్లించాలి



**టీ.మీడియా,జూలై 8,చింతూరు:** ఏప్రిల్, మే, నెలలలో చింతూరు డివిజన్ వ్యాప్తంగా తునికాకు కార్మికులు ఆకు సేకరణ సేకరించి రెండు నెలలు పూర్తయిన నేటికీ డబ్బులు చెల్లించకపోవడం ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్య వైఖరి అని తక్షణమే తునికాకు కార్మికులకు ఆకు సేకరణకు డబ్బులు చెల్లించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సీసం సురేష్ డిమాండ్ చేశారు. మంగళవారంచింతూరు సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు సీసం సురేష్ మాట్లాడుతూ తునికాకు కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవితి తల్లి ప్రేమను ప్రదర్శిస్తుందని ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకు గిరిజనేతరులకు రెండవ పంటగా ప్రధాన ఆర్థిక వనరుగా ఉన్న తునికాకు సేకరణను మరియు కార్మికులకు డబ్బులు చెల్లించే విధానంలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందని ఈ ఏడాది ఏప్రిల్, మే, నెలలో తునికాకు సేకరణ సేపటి రెండు నెలలు పూర్తయిన కార్మికులకు కట్టకు ప్రభుత్వం చెల్లించే 3 90, పైసలు చెల్లించే డబ్బులను నేటికీ కార్మికులకు అందించలేదని తునికాకు కాంట్రాక్టర్లు తమ తునికాకు సేకరణ కల్ల ల వద్ద చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారంగా వారి డబ్బులు వారి చెల్లించారు. కానీ ప్రభుత్వం చెల్లించవలసిన డబ్బులు మాత్రం చెల్లించకపోవడం కార్మికులను ఆందోళనకు గురిచేస్తుంది, కార్మికులు తమ వ్యక్తిగత కుటుంబ అవసరాల కోసం పని చేస్తే తునికాకు కల్లాల వద్ద చెల్లించవలసినటువంటి డబ్బులను రెండు మూడు నెలల నుండి ఎందుకు చెల్లించడం లేదని కాంట్రాక్టుల వద్ద నుండి రాయల్టీ పేరు మీద కట్టించుకున్న డబ్బులు ఏమవుతున్నాయని ప్రశ్నించారు. ఏప్రిల్ మే మాసా లలో మండుటెండలో, వడదెబ్బలు, అనారోగ్యాలను, అడవి జంతువుల భయాందోళన మధ్య ప్రజానీకం తునికాకు సేకరిస్తే కాంట్రాక్టర్ల వద్ద నుండి రాయల్టీ పేరు మీద డబ్బులు తీసుకుని ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని ఈ విషయంపై ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని అంతేకాకుండా తునికాకు సేకరణ గాని టెండర్లు గాని నిర్లక్ష్యం ఫలితంగా కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని రాబోయే రోజుల్లో తునిక కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. తునికాకు డబ్బులు చెల్లించకపోతే డివిజన్ డిఎఫ్ఓ కార్యాలయాన్ని స్థానిక ఐటిడిఏ ని ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు పోడియం లక్ష్మణ్, కారం సుబ్బారావు, పట్రా రమేష్, వీరబోయిన దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## తాడి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



**టీ మీడియా ,జూలై 8 ,కొణిజర్ల** :కలు గీసేందుకు తాడిచెట్టు ఎక్కి పై నుంచి కింద పడి తీవ్రగాయాలతో హాస్పటల్ పాలు అయిన ఘటన మండల పరిధిలో నీ తనికెళ్ల చోటుచేసుకుంది. స్థానికులు చెప్పిన వివరాలు ప్రకారం తనికెళ్ళ గ్రామానికి చెందిన పెరిక వెంకటేశ్వర్లు గీత కార్మికుడు కల్లు గీసేందుకు తాడిచెట్టు ఎక్కటంతో కొంచెం దూరం ఎక్కిన తర్వాత కాలుజారి క్రింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో హుటా కొట్టిన ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్య పరీక్షలు చేసి పరిస్థితి విషమంగా ఉందని సూచించడంతో. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకెళ్లండి అనే సూచించడంతో హైదరాబాద్ తరలించినట్లు తెలిపారు.

## ప్రగతి విద్యానికేతన్ కరస్పాండెంట్ మృతి

**పార్థివ దేహం మెడికల్ కాలేజీకి అప్పగింత**



**టి మీడియా, జులై 8, పినపాక ప్రతినిధి:**బూర్గంపాడు మండలం, సారపాకలో ప్రగతి విద్యానికేతన్ పాఠశాలను నెలకొల్పి, 45 యేండ్లుగా వేలాదిమంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన సానికొమ్ము బ్రహ్మారెడ్డి (75) సోమవారం రాత్రి కన్నుమూశారు. ఆయన రెండు నెలలుగా లుకేమియా క్యాన్సర్ తో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. ఆయన సారపాక లోనే కాక, మల్లెల మడుగులో ప్రగతి విద్యానికేతన్ ప్రారంభించారు. ఆయన జీవించి ఉన్నంతవరకు విద్య కోసమే కృషి చేసి, మరణానంతరం కూడా తన మృతదేహం మెడికల్ కాలేజీ విద్యార్థుల ప్రయోగాల కొరకు ఉపయోగపడాలనే నిర్ణయం తీసుకోవడంతో, మరో వ్యక్తికి కంటిచూపు ఇచ్చేందుకు, మంగళవారం ముందుగా మృతుని కళ్ళను తీసుకెళ్లారు. సాయంత్రం పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీ వారికి అప్పగించారు. మృతుని సందర్శన కోసం వేలాదిమంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, లెక్చరర్లు, అధికారులు, స్నేహితులు, గ్రామస్తులు బారులు తీరారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

**- తహశీల్దార్ సునీతా ఎలిజబెత్**

**టీ మీడియా, జులై 8, ముదిగొండ** :ముదిగొండ మండల పరిధిలోని పెద్ద మండవ గ్రామంలో ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క పర్యటన నేపథ్యంలో గతంలో ఇళ్ళ స్థలాలు ఉండి ఇందిరమ్మ ఇళ్లు రాక ఇబ్బందులు పడుతున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకి వినతి పత్రం అందజేయడంతో విచారణ చేపట్టమని స్థానిక తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ కి ఆదేశించడంతో తహశీల్దార్ పెద్ద మండవలో క్షేత్ర స్థాయిలో సందర్శించి విచారణ చేపట్టారు.



## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



**టీ మీడియా, జులై 8 ,తిరుమలాయపాలెం:**ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణ,కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు,కనీస వేతనం అమలు చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం జాతీయ,రాష్ట్ర కార్మిక సంఘాలు,అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం,వివిధ సంస్థలు జూలై 9 న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండలంలోని కాకరవాయి గ్రామంలో ఊడుగుల మధు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన జనరల్ బాడి సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టుబెట్టి,కార్మికుల శ్రమను కారు చౌకగా కట్టబట్టేందుకు కంకణం కట్టుకుందన్నారు. ముందు తరాల కార్మిక వర్గం పోరాడి, రక్తతర్పణం చేసి హక్కులు,చట్టాలు సాధిస్తే, నేడు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాయడానికి పూనుకుందని ఆరోపించారు. బడా పారిశ్రామికవేత్తలకు వేల కోట్ల రూపాయలు రాయితీలు కల్పిస్తూ, డీజిల్, పెట్రోల్, గ్యాస్, నిత్యావసర సరుకుల తదితర ధరలను పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారాలు మోపుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిమ్మిడి హనుమంతరావు,కొత్తపల్లి శివయ్య,నల్లగట్టు కార్తీక్,బోరా ఎలమంచి,తదితరులు పాల్గొన్నారు.

## విష సర్పాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**వైద్యురాలు దుర్గాభవాని**

**టి మీడియా, జులై 8,పినపాక ప్రతినిధి:**వర్షాకాలంలో విష జ్వరాలతో పాటు విష సర్పాలు సైతం జన ఆవాసాలలో సంచరిస్తుం టాయని, ప్రతి ఒక్కరూ వాటి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గాభవాని సూచించారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె మాట్లాడుతూ, కరకగూడెం మండలం పద్మాపురం గ్రామానికి చెందిన 18 నెలల బాలుడు ఇంటివద్దే పాము కాటుకు గురైనట్లుగా తెలియజేశారు. గమనించిన తల్లిదండ్రులు వెంటనే పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా ప్రాథమిక వైద్యం అందించి అనంతరం మెరుగైన వైద్యం కోసం మణుగూరు ఏరియా హాస్పిటల్ పంపించినట్లుగా ఆమె తెలిపారు. పాముకాటు తేలుకాటు సంభవిస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని మూడాచారాలను నమ్మవద్దని తెలియజేశారు. అనారోగ్య సమస్య ఉన్న వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గాని, దగ్గరలో ఉన్న ఆశా కార్యకర్తకు గాని తెలియజేసి వైద్య సేవలు పొందాలని కోరారు.



## రేషన్ సమస్యలపై ఫిర్యాదు : తహశీల్దార్ సునీతా ఎలిజబెత్

**టీ మీడియా, జులై 8, ముదిగొండ** :మీకు రేషన్ కార్డు ఉందా? అయితే రేషన్ కార్డుతో ఇబ్బందులో ఉన్నాయా? ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్నారా? అయితే మీరు కంగారు పడాల్సిన పని లేదు. మీరు మీ సమస్యను ప్రభుత్వానికి తెలియజేయవచ్చు. సమస్యను పరిష్కరించుకోవచ్చు. దీని కోసం ఎక్కడికీ వెళ్లాల్సిన పని లేదు.మీకు రేషన్ డీలర్లు రేషన్ సరుకులు ఇవ్వకపోయినా, లేదంటే తక్కువ ఇస్తున్నా.. ఇంకా ఎక్కువ డబ్బులు తీసుకుంటున్నా.. మీరు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు వివరాలు తెలుసుకోవచ్చని. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ పోర్టల్ ఒక్కో రాష్ట్రానికి ఒక్కో నెంబర్ హైదారాబాద్ సీసీఎస్ కేటాయించిందని తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.



హెల్ప్‌లైన్ లైన్ నెంబర్,
040233324614, 040233324615, 0402333246112, 0402333246113, 0402333246114, 0402333246115, 0402333246116.



## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి..

**టీ.మీడియా,జూలై8,చింతూరు:**
చింతూరు మండల కేంద్రంలోని రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర జయంతిని ఘనంగా నిర్వహించారు.. ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని అలాగే రాబోవు ఎన్నికలలో రాజశేఖర్ రెడ్డి ఆశయాలు కలలు నెరవేరాలంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావలసిన అవసరం ఎంతైనా ఉందని ఉద్ఘాటించారు... ఈ యొక్క కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వై.రామలింగారెడ్డి, ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీ మేడేపల్లి శ్రీ సుధాకర్, ఎంపీటీసీ సున్నం నాగరాజు, కోఆప్షన్ మెంబర్ ఎండీ. జి క్రియా , సర్పంచ్ లు కారం కన్నారావు, అగరం సుబ్బలక్ష్మి, కాకా అరుణ కుమారి, కుంజ తిరుపతిరావు, నాయకులు కోట్ల కృష్ణ, ఎస్కే కాజా, యూత్ అధ్యక్షులు మడివి రాజు, మానే సత్యనారాయణ,కత్తిక నంద కిషోర్, పరాంకుశం మురళి, పాండ్రు మహేష్, కారం సాయి బాబా, మినప వెంకట్రావు, తుర్రం వెంకటేశ్వర్లు,ధర్మల విప్లవ కుమార్, జటాయి నానాజీ, కమ్మాల జయరాజు, కాక సీతారామయ్య,పోడియం రాంబాబు, బిక్షం, సూర్యనారాయణ, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, తుర్రం రాముడు, తుర్రం వీరయ్య, మయూరి నారాయణ, తుర్రం శ్రీను, దుమ్మిరి బ్రహ్మయ్య,కరీముల్లా,షహేన్నా (పండు ), షరీఫ్, ఫయాజ్, పోసి బాబు, రేవు గణేష్, ప్రభు, అచ్చే గణపతి తదితరులు పాల్గొన్నారు.

## వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- తహసీల్దార్ సమావేశం**

**టి మీడియా, జులై 8,పినపాక ప్రతినిధి:**
ఎగువప్రాంతాలలో కురుస్తున్న వర్షాలకు గోదావరి వరదలు పెరుగుతున్న నేపథ్యంలో మండల ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని బూర్గంపాడు తహసిల్దార్ ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానికతహసిల్దార్ కార్యాలయంలో మండల అధికారులతో వరదలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజలకు అధికార యంత్రాంగం అందుబాటులో ఉంటూ, వరదప్రభావిత ప్రాంతాల ప్రజలను ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు, వరదల పట్ల పలు అంశాల పై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జమలారెడ్డి, ఎస్ఐ నాగబిక్షం, ఎంపీఓ బాలయ్య, డాక్టర్ సాహితీ ఎంపి బంజర్, ఏంఈఓ సింహరాజు, వెటర్నరీ డాక్టర్ రాజేందర్, విద్యుత్ శాఖ ఏఈ ఉపేందర్, సబ్ ఇంజనీర్ రామకృష్ణ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రషీద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.




# ప్లాంటేషన్‌లోనే పోడుదారుల మకాం

**-సందర్శించిన ప్రజాసంఘాలనాయకులు**

**టీ మీడియా,జులై8, సింగరేణి (కారేపల్లి) :** కారేపల్లి మండలం మాణిక్యారాం ఎర్రబోడు ఊటవాగు సమీపంలోని ప్లాంటేషన్ పోడు నుండి బాధితులు వెనుకకు తగ్గటం లేదు. వారు ప్లాంటేషన్ పోడులోనే మకాం వేసి అధికారుల నిర్ణయం కోసం వేచిచూస్తున్నారు. ప్లాంటేషన్ పోడుపై ఫారెస్టు అధికారులు, ప్రజాప్రతినిధులు మభ్యపుచ్చి రోజులు గడపటం తప్ప ఏమి చేయక పోవటంతో బాధితులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ప్లాంటేషన్ పోడులో సాగు చేస్తున్న బాధితులను ఫారెస్టు అధికారులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్లాంటేషన్ పోడు వద్దకు ఫారెస్టు డివిజనల్ అధికారులు చేరుకోని బాధితులతో చర్చించారు. ప్లాంటేషన్ చుట్టు హక్కుపత్రాలు ఉన్న పోడు ఉందని వాటికి తమ భూములే రికార్డులలో హద్దులుగా ఉన్నాయని ఎఫ్‌డీవో బాధితులు ఆధారాలు చూపారు. ప్లాంటేషన్‌కు కొంత భూమి ఇస్తే తమ సమస్య శాశ్వతంగా తీరుతుందని ఆశిస్తే ఫారెస్టు అధికారులు అసలుకే ఎసరు పేడుతున్నారని ఎఫ్‌డీవో వివరించారు. దీంతో ఎఫ్‌డీవో గడువు కోరగా తాము రెండు రోజులు ప్లాంటేషన్‌లో ఏమి సాగు చేయమని తమకు న్యాయం జరగకుంటే ప్లాంటేషన్ పోడులో సాగు చేస్తామని హెచ్చరించారు. రెండు రోజుల వరకు తాము ప్లాంటేషన్ పోడు వద్దనే ఉంటామని ఎలాంటి పనులు చేయమని ఎఫ్‌డీవో తెలిపారు.

**సందర్శించిన ప్రజాసంఘాల నాయకులు**

ప్లాంటేషన్ పోడును ప్రజాసంఘాల నాయకులు మంగళవారం సందర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, నాయకులు కరపటి సీతారాములు, పండగ కొండయ్య, ఐనాల వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి దుగ్గి కృష్ణ, నాయకులు కరపటి లక్ష్మయ్య, ఎప్ఆర్‌సీ కమిటీ చైర్మన్ వజ్జా



రామారావు లు ప్లాంటేషన్ పోడు వద్దకు చేరుకోని బాధితులతో మాట్లాడారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాపాలన అంటూ పోడుదారులపై పాత టీఆర్ఎస్ వలె నిర్భాందాలు విధిస్తుందని విమర్శించారు. పేదల్కెన పోడుదారులకు 5 ఎకరాలకు పోడు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పోడురైతులు రమేష్, అరుణ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ సీఎం వైఎస్సార్ జయంతి

**టి మీడియా, జులై 8, పినపాక ప్రతినిధి:**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి , దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదిన వేడుకలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఓరుగంటి మాట్లాడుతూ, వైఎస్సార్ భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల ద్వారా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. మహానేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు అమోఘం అని కొనియాడారు . ఆయన సీఎంగా ఉన్న రోజులు ఆయన రూపొందించిన పథకాలు దేశానికే దిక్సూచీలా మారాయని, ముఖ్యంగా రైతులకు ఉచిత విద్యుత్ పథకం, రైతులకు ఏక కాలంలో పంట రుణమాఫీ, 104, 108 అత్యవసర వైద్య సేవలు, ఆరోగ్య శ్రీ, విద్యార్థులకు ఫీజు రీ-ఇంబర్స్ మెంట్ పథకం ద్వారా పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడం, అర్హత కలిగిన ప్రతి వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం, ఇందిర జల ప్రభ ద్వారా పేదలకు బోర్లు వేయించడం లాంటి అత్యున్నత పథకాలతో దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆత్మ గౌరవాన్ని పెంచి, దేశం మొత్తం గర్వించదగ్గ నాయకుడిగా మన్ననలు పొందాడని కొనియాడారు. ఆయన వ్యూహాత్మకంగా, ప్రతిష్టాత్మకంగా, ప్రణాళిక బద్ధంగా చేసిన ప్రతి ఒక్క పథకం విజయవంతం అయి పేదల పాలిట పెన్నిధి వైఎస్సార్ అయ్యారని అన్నారు.ఈ కార్యక్రమంలో గాదె కేశవరెడ్డి,ఓరుగంటి రమేష్ బాబు,ఆవుల రవి,భద్రారెడ్డి,తెల్లం వీరభద్రం,బట్టా సత్యనారాయణ, బరాసు సంపత్, గొల్లపల్లి నరేష్,రావులపల్లి నరసింహారావు, కృష్ణమాచారి,మరియు పార్టీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం

**టి మీడియా, జూలై 8, పినపాక ప్రతినిధి:**మండల పరిధి లోని ఆమెర్ద గ్రామపంచాయతీ తెల్లంవారి గూడెం గ్రామానికి చెందిన తెల్లం సందీప్ ఇటీవల బూర్గంపాడు మండలం భద్రాచలం క్రాస్ రోడ్ వద్ద జరిగిన లారీ యాక్సిడెంట్ లో మృతి చెందాడు. అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 2016 -17 బ్యాచ్ బాల్యమిత్రులంతా కలిసి మృతుడు తెల్లం సందీప్ కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో 20, 500 రూపాయలు సేకరించారు. సేకరించిన నగదును మంగళవారం స్నేహితుని చెల్లెలికి అందజేశారు.



## ఆలయ ఈవో (మొదటిపేజీ తరువాయి)

వచ్చిన కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాకి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా లేఖ అందజేశారు. ఏపీలో విలీనమైన మండలాలను తిరిగి తెలంగాణలో కలిపేలా చర్యలు తీసుకోవాలని అమిత్‌షాకి విజ్ఞప్తి చేశారు.

**పీడీ యాక్టు పెడతాం**

భద్రాచలం ఈవో రమాదేవిపై దాడిని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఖండించారు. దేవుడి భూములు రక్షించే ఈవోలపై దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని కొండా సురేఖ కోరారు. తెలంగాణలో దేవాదాయ భూములను కబ్జా చేస్తే పీడీ యాక్టు పెడతామని హెచ్చరించారు. ఈవో రమాదేవితో కొండా సురేఖ ఫోన్?లో మాట్లాడారు. దాడి ఎలా జరిగిందో అడిగి తెలుసుకున్నారు.

**దాడి సరికాదు :** ఈవోపై దాడిని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఖండించారు. పోలీసులు వెంటనే దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దాడిలో గాయపడిన రమాదేవి, వినీల్?ను ఆయన ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. స్థానిక టీడీపీ నేతలు కూడా ఆయనతో ఉన్నారు.దేవస్థాన ఆలయ భూముల్ని పరిశీలించడానికి వెళ్లిన ఈవో రమాదేవిపై గ్రామస్థుల దాడి చేయటాన్ని తెలుగుదేశం పార్టీ తరుపున ఖండిస్తున్నాం. ఈ దాడికి పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఎమ్మెల్యే దృష్టికి ఈ ఘటన గురించి తీసుకెళ్లాం.కొడాలి శ్రీనివాస్, భద్రాచలం టీడీపీ నేత అన్నారు.

**దాడిపై నిరసనలు**

భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి, సిబ్బందిపై జరిగిన దాడిని వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ఉద్యోగులు ఖండించారు. ఆలయ భూములను పరిరక్షించేందుకు కృషి చేస్తున్న అధికారులకు ఇదొక నిరుత్సాహకర పరిణామమని అన్నారు. ఆలయ భూములను పరిరక్షించేందుకు కార్యాచరణలో ఉన్న ఉద్యోగులకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## వనమహోత్సవంలో

అనేక మొక్కలలో ఔషధ గుణాలు ఉన్నాయని, వీటిని వివిధ వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారని తెలిపారు.
మొక్కలు అనేక జంతువులు, పక్షులు మరియు ఇతర జీవులకు నివాసంగా ఉంటాయని. చెట్లు వన్యప్రాణులకు మరియు పక్షులకు ఆహారం మరియు ఆశ్రయం కల్పిస్తాయన్నారు. మొక్కలను విరివిగా నాటి భూతాపాన్ని తగ్గించడంలో అందరూ బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు,డీఎఫ్ఓ మక్సుద్ ,రేంజర్ ఉపేందర్ ఫారెస్ట్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య , పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్, ఉపాధ్యక్షులు చైతన్య నాయుడు ,మణుగూరు శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు , మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేగా కృషి ఫలితమే...

తరుణంలో ఈనాడు నవోదయ స్కూల్ ను ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మంగళవారం అశ్వాపురం తహసిల్దార్ మణిధర్ నవోదయ విద్యాలయానికి సంబంధించిన అధికారులకు భూమి పత్రాలు అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మిగిలిన పాలిటెక్నిక్ కాలేజీ, పామాయిల్ ఫ్యాక్టరీని కూడా ఈ ప్రాంతంలోనే నెలకొల్పాలని డిమాండ్ చేశారు.